e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 29-11-2025 సంపుటి : 1 సంచిక :163 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



సొంత ఛానల్ ఉందని బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదని కీలక వ్యాఖ్యలు

స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను...

# ఎవరినీ చేయనివ్వను

### అమరావతిలో శ్రీవారి ఆలయ విస్తరణ పనులకు శంకుస్థాపన

- రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని టీటీడీకి సీఎం ఆదేశం
- రాజధానికి భూములిచ్చిన రైతులకు చంద్రబాబు ధన్యవాదాలు
- గత ప్రభుత్వంలో ఆలయ అభివృద్ధికి ఆటంకాలు కలిగాయని వ్యాఖ్య





అమరావతి: రాజధాని అమరావతిలోని వెంకటపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని తిరుమల తరహాలో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రూ. 260 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆలయ విస్తరణ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ బృహత్తర కార్యాన్ని రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజధాని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ విస్తరణ పనులను మిగతా.. 2లో



బంగాళాఖాతంలో

## 'దిట్వా' తుపాను...

## 'దిట్వా' అంటే ఏంటో తెలుసా?

- శనివారం నాటికి దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరంపై ప్రభావం చూపే సూచన
- తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరిక
- ప్రధాన పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ.. మత్స్యకారులు అప్రమత్తం



మతం ఏదైనా మానవత్వం

## మర్చిపోకూడదు

- మంగళగిరిలో నూర్ మసీద్‌ను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- మతం కంటే మానవత్వమే గొప్పదని కీలక వ్యాఖ్యలు
- భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపు
- రాష్ట్ర, దేశాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సూచన

అమరావతి: మతం ఏదైనా మానవత్వాన్ని ఎన్నడూ మరవకూడదని, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ అని రాష్ట్ర ఐటీ, మిగతా.. 2లో

డబ్ల్యూపీఎల్ మెగా వేలం: దీప్తి శర్మను

## రూ. 3.2 కోట్లకు తిరిగి దక్కించుకున్న యూపీ వారియర్జ్!



డబ్ల్యూపీఎల్ 2026 మెగా వేలంలో యూపీ వారియర్జ్ వ్యూహాత్మక అడుగులు

రైట్ టు మ్యాచ్ కార్డుతో దీప్తి శర్మను రూ. 3.2 కోట్లకు దక్కించుకున్న వైనం

కర్ణాటక పంచాయితీపై రాహుల్ గాంధీ ఫోకస్..

## అందరినీ పిలిచి మాట్లాడతామన్న ఖర్గే



కర్ణాటక కాంగ్రెస్‌లో అధికార పోరుపై ఖర్గే స్పందన

సీనియర్ నేతలతో త్వరలో కీలక సమావేశం

## తెలంగాణ విజన్ డాక్యుమెంట్

# -2047లో వినూత్న ప్రణాళిక

- ★ యువత, మహిళలు, రైతుల కోసం తెలంగాణ విజన్ డాక్యుమెంట్ -2047లో వినూత్న ప్రణాళిక
- ★ ఈ మూడు రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మక కార్యాచరణ
- ★ పారిశ్రామిక రంగానికి అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి... భారీగా ఉపాధి కల్పనే లక్ష్యం
- ★ మహిళలకు ఆర్థిక స్వావలంబన, కోటి మందిని కోటీశ్వరులుగా మార్చేందుకు ప్రాధాన్యత
- ★ వైవిధ్య పద్ధతుల్లో పంటల సాగు, మార్కెట్‌తో అనుసంధానంతో రైతులకు లాభాలు



హైదరాబాద్: రాష్ట్రాభివృద్ధిని వేగవంతం చేసేలా భవిష్యత్ ప్రణాళికలతో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న తెలంగాణ విజన్ డాక్యుమెంట్ - 2047ను మూడు సూత్రాలతో సిద్ధం చేస్తోంది. మహిళలు, యువత, రైతులకు ఇందులో అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇప్పటికే రూపొందించిన ముసాయిదా నివేదికలో పలు ఆలోచనలను పొందుపర్చింది. రాష్ట్ర జనాభాలో సగ భాగం ఉన్న మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం.. యువశక్తిని ప్రపంచ పారిశ్రామిక విధానానికి సన్నద్ధం చేసేలా నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి ఉపాధి బాట పట్టించడం.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన మిగతా.. 2లో

ప్రపంచానికే ఆదర్శం మన యువత..

# వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది

- భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు



ఢిల్లీ: భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్- 1'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మిగతా.. 2లో

కాంగ్రెస్‌తో అస్సలు

# యుద్ధం అప్పుడే..

పరిశ్రమలకు చెందిన భూములను పప్పు, బెల్లం మాదిరిగా సీఎం రేవంత్ రెడ్డి అమ్ముకున్నారు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ ఇచ్చింది కేవలం 17శాతం రిజర్వేషన్లే

బీసీలకు చెందాల్సిన రిజర్వేషన్లలో 25శాతం కోత విధించారు




హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ ఇచ్చింది కేవలం 17శాతం రిజర్వేషన్లేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీసీలకు చెందాల్సిన రిజర్వేషన్లలో 25శాతం కోత విధించారని ఆరోపణలు గుప్పించారాయన. మిగతా.. 2లో



## శబరిమలలో మరో అపచారం

- తేనె సరఫరాలో నిర్లక్ష్యాన్ని గుర్తించిన విజిలెన్స్
- ఫోమిక్ యాసిడ్ పాత కంటైనర్లలో తేనె సరఫరా
- పంపాలోని ఫుడ్ సేఫ్టీ ల్యాబ్ తనిఖీల్లో లోపాలపై నోటీసులు
- తాజాగా సరఫరా అయిన తేనెను పక్కనపెట్టాం
- తేనెలో రసాయనాలపై ఇంకా పరీక్షలు జరగాలి
- కాంట్రాక్టర్‌కు షోకాజ్ నోటీసు జారీ చేశాం: శబరిమల ఈవో బైజు
- తేనె కల్తీలో కుట్రకోణంపై పోలీసుల ఆరా



ఐ-బొమ్మ కేసులో

## కీలక మలుపు..

### నిర్వాహకుడు రవి మళ్లీ కస్టడీకి!

- ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి మరోసారి పోలీసుల కస్టడీకి
- మూడు రోజుల పాటు విచారించనున్న సైబర్ క్రైమ్ పోలీసులు
- బ్యాంకు ఖాతాలు, నెట్‌వర్క్‌పై మరింత సమాచారం రాబట్టడమే లక్ష్యం
- ఇటీవల ఐదు రోజుల పాటు విచారించిన అధికారులు

## దేవతల రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతా

- వెంకటపాలెం శ్రీవారి ఆలయ విస్తరణ పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- రెండు దశల్లో రూ. 260 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు
- రెండేళ్లలో ఆలయ నిర్మాణం పూర్తి చేయాలని టీటీడీకి సూచన
- రాజధాని కోసం భూములిచ్చిన రైతులను అభినందించిన ముఖ్యమంత్రి



అమరావతి: రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో కొలువైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ విస్తరణ పనులకు సీఎం చంద్రబాబు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, పలువురు మిగతా.. 2లో

# మంగళగిరిలో మోడల్ లైబ్రరీని ప్రారంభించిన మానవ

- వనరులు,ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు .
- మోడల్ పబ్లిక్ లైబ్రరీ ఆధునీకరణకు రూ. 1.72 కోట్ల వ్యయం



**గాయత్రి వార్తలు:**
మంగళగిరి: అన్ని రంగాల్లో మంగళగిరి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నారు. మంగళగిరి పట్టణం శివాలయం వద్ద రూ. 1.72 కోట్లతో ఆధునీకరించిన మోడల్ పబ్లిక్ లైబ్రరీని మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. 1986లో ముఖ్యమంత్రి హోదాలో స్వర్గీయ ఎన్టీఆర్, మాజీ మంత్రి స్వర్గీయ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రం పేరుతో మంగళగిరిలో లైబ్రరీకి శంకుస్థాపన చేశారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో మంత్రి నారా లోకేష్ చొరవతో లైబ్రరీని ఆధునీకరించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు.లైబ్రరీ ఆధునీకరణకు సీఎస్ఆర్ ఫండ్స్ కింద గుంటూరు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ రూ. 90 లక్షలు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ రూ. 42 లక్షలు, నోవో ఇన్సూరెన్స్ బ్రేకింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 30 లక్షలు అందించారు. లైబ్రరీ గ్రౌండ్ ఫ్లోర్ లో పిల్లల కోసం రీడింగ్ రూమ్, ప్లే ఏరియా, వివిధ దిన పత్రికలు, వార, మాసపత్రికలు అందుబాటులో వుండేవిధంగా రూమ్, బుక్ రీడింగ్ రూమ్, సీనియర్ సిటిజన్స్ రీడింగ్ ఏరియా, పబ్లిక్ రీడింగ్ ఏరియా, ఫలహారశాలతో పాటు మొదటి అంతస్తులో రెండు టీచింగ్ హాల్స్, స్టడీ రూమ్, నైపుణ్యంతో పాటు పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే వారికోసం రీడింగ్ ఏరియా, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ రీసోర్స్ సెంటర్ ను ఏర్పాటుచేశారు. లైబ్రరీ కోసం స్వర్గీయ ఎన్టీఆర్ వేసిన శిలాఫలకం వద్ద సెల్ఫీ దిగిన మంత్రి లోకేష్ మోడల్ పబ్లిక్ లైబ్రరీ ప్రారంభోత్సవం సందర్భంగా 1986లో స్వర్గీయ ఎన్టీఆర్ వేసిన శిలాఫలకం వద్ద మంత్రి నారా లోకేష్ సెల్ఫీ దిగారు. లైబ్రరీ మొత్తం కలియతిరిగి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారితో ఫోటోలు ది ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ, విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల కార్పోరేషన్ ఛైర్మన్ ఎస్ రాజశేఖర్, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని నివాసరావుతో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో కార్డెన్ & సెర్చ్ ఆపరేషన్: ఆయుధాలు, వాహనాలు స్వాధీనం

**గాయత్రి వార్తలు:**
శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన మరియు నేర నియంత్రణయే ప్రథమ కర్తవ్యంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్. పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు ఉదయం పోలీసు శాఖ మరియు ఎక్సైజ్ శాఖ వారి ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ పోలీస్ స్టేషన్ పరిధి హస్నాబాద్ తాండా గ్రామం నందు శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి లిప్రజలకు మేమున్నాముఅనే భరోసా కల్పిస్తూ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్డెన్ సెర్చ్ కార్యక్రమం నందు రౌడీ షీటర్లు,ట్రబుల్ మాంగర్స్,పాత కేసుల లోని నిందితులపై ప్రత్యేక నిఘా... ఇళ్లు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీ లలో గ్రామంలో సరైన పత్రాలు లేని 23 ద్విచక్ర వాహనాలు,గొడ్డళ్లు - 16 ,కత్తులు - 14, స్వాధీనం చేసుకొని,200 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేయడం జరిగింది. అదేవిధంగా పాత నేరస్తులను ఇద్దరిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అంతేకాకుండా. రౌడీషీటర్లు,ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల లోని నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాత కేసుల నిందితుల తో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. గ్రామంలో అకారణంగా గొడవలు సృష్టిస్తే సహించేది లేదని, వారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల రూరల్ సీఐ షేక్.నఫీజ్ భాష , మాచర్ల టౌన్ సిఐ .వెంకట రమణ నాగార్జునసాగర్ ఎస్ఐ అశోక్ , మాచర్ల రూరల్ ఎస్సై సంధ్యారాణి మాచర్ల టౌన్ ఎస్ఐ అనంత కృష్ణ మాచర్ల ఎక్సైజ్ సీఐ .వెంకటరమణ ఈపూరు ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు గారు, నరసరావుపేట ఎక్సైజ్ సీఐ గౌస్ భాషా , గురజాల ఎక్సైజ్ ఎస్సై సత్యనారాయణ గారు మరియు 68 పోలీసు సిబ్బంది మంది పాల్గొన్నారు.



# ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటనలో భాగంగా





**గాయత్రి వార్తలు:**
బెల్లంకొండ మండలం వన్నాయపాలెం సచివాలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులతో సమావేశమైన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వన్నాయపాలెం గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసే విధంగా సచివాలయ సిబ్బంది పని చేయాలన్న ఎమ్మెల్యే.కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన బ్ధిదారులకు అందించేలా పని చేయాలన్న ఎమ్మెల్యే.గ్రామంలోని నాయకులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్న ఎమ్మెల్యే.మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులందరూ జనసేన, బిజెపిని కలుపుకుంటూ సమన్వయంతో కలిసి పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి విజయకేతనం ఎగరేయాలని సూచించిన ఎమ్మెల్యే.

## వాటర్ హౌస్ కాలనీలో ఆర్వో ప్లాంట్‌ను ఆరంభించిన బొజ్జల రిషితా రెడ్డి

**శ్రీకాళహస్తి, నవంబర్ 28 (గాయత్రి వార్తలు) రిపోర్టర్ : రంజిత్**
శ్రీకాళహస్తి పట్టణంలోని 27వ వార్డులోని వాటర్ హౌస్ కాలనీలో గ్రీన్ ప్లే సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన నూతన ఆర్వో ప్లాంట్‌ను బొజ్జల రిషితా రెడ్డి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించేందుకు ఈ ఆర్వో ప్లాంట్ ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని శుద్ధి చేసిన తాగునీటిని అందించేందుకు ఇలాంటి సదుపాయాలు మరింతగా పెంపొందించడానికి కృషి కొనసాగుతుందని రిషితా రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రీన్ ప్లే ప్రతినిధులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## చిన్నసింగమాల చిన్నకన్నలి గ్రామాల్లో శానిటేషన్ పనులు వేగం

**తొట్టంబేడు, నవంబర్ 28, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**



మండలంలోని చిన్నసింగమాల పంచాయతీ పరిధిలో సింగమాల, చిన్నకన్నలి గ్రామాలలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో మండల అధ్యక్షుడు మునిరాజు నాయుడు సూచనలతో తుఫాన్ దృశ్య సర్పంచ్ మాధవి పారిశుద్ధ్య కార్మికులతో ముందస్తుగా పంచాయతీ వీధులలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, శానిటేషన్ పనులు చేయించారు.త్రాగునీటి ట్యాంకును క్లోరినేషన్ ద్వారా శుభ్రం చేశారు.అనంతరం ఈగలు, దోమలు రాకుండా స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, సర్పంచ్ మాధవి, పంచాయతీ అధికారి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు ఫూలే ఆశయాలు కొనసాగిద్దాం

- వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి

**శ్రీకాళహస్తి, నవంబర్ 28, గాయత్రి వార్తలు:రిపోర్టర్ రంజిత్**



బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి మండలం టీఎంవీకండ్రిగలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆయన పోరాటాల ఫలితంగానే నేడు బలహీన వర్గాలకు సామాజికపరంగా కొంత మేరైనా హక్కులు లభిస్తున్నాయన్నారు. బలహీన వర్గాలకు పూర్తి స్థాయిలో రాజ్యాంగంలో పొందు పరచిన హక్కులు లభించాలంటే పూలే బాటలో నడవాలన్నారు. ఆయన ఆశయ సాధన కోసం బలహీన వర్గాలు మొత్తం ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు మునిరామిరెడ్డి, గోవర్ధన్, మోహన్, బలరామిరెడ్డి, దిబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా ఫులేను స్మరించిన శ్రీకాళహస్తి జనసేన నేతలు

**శ్రీకాళహస్తి, నవంబర్ 28 (గాయత్రి వార్తలు ) రిపోర్టర్: రంజిత్**




భారతీయ సామాజిక సంస్కర్త, మహిళా విద్యోద్యమ పితామహుడు, అంటరానితనానికి వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహానుభావుడు మహాత్మా జ్యోతీరావ్ ఫులే జయంతిని పురస్కరించుకొని జనసేన నాయకులు, పేట బ్రదర్స్ మిత్రబృందం ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, విద్యా విస్తరణ కోసం చేసిన చిరస్మరణీయ సేవలను నాయకులు స్మరించారు. 1840లో మహిళలకు విద్య నిషేధానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయడం నుంచి 1848లో దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాల స్థాపన వరకు ఫులే సావిత్రిబాయి దంపతుల పోరాటాలు ఈ రోజు కూడా ప్రజలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, మనీ, నవీన్, మహేష్, భాను ప్రకాష్, ముని చంద్ర, మహిళా నాయకులు పేట శారద, నారాయణ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## “వైద్యం మానవాళిని కాపాడే పవిత్ర వృత్తి “తొలి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు కోలా ఆనంద్ అభినందనలు

**శ్రీకాళహస్తి, నవంబర్28 (గాయత్రి వార్తలు )రిపోర్టర్ : రంజిత్**



శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్, హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో నిర్వహించిన వైట్ కోట్ సెరిమనీలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని కళాశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు వైట్ కోట్ ధరణం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన కోలా ఆనంద్ గారు, వైట్ కోట్ ధరిస్తున్న మొదటి సంవత్సరం విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. “మానవాళిని కాపాడే శక్తి కలిగిన ఏకైక వృత్తి వైద్య వృత్తి. వైట్ కోట్ కేవలం వస్త్రం కాదు%% శుభ్రత, నైతికత, నిస్వార్థ సేవ, మానవత్వానికి ప్రతీక” అని పేర్కొన్నారు.వైద్య రంగంలో అడుగుపెట్టే ఈ దశ ప్రతి విద్యార్థి జీవితంలో ఒక పవిత్రమైన ప్రారంభం అని అన్నారు. భవనాలు సామ్రాజ్యాలు నిర్మించే వృత్తులు ఎన్నో ఉన్నా, “మానవజాతి ఆశలు, ప్రాణాలు, భవిష్యత్తులను నిర్మించే వృత్తి వైద్యం మాత్రమే” అని కోలా ఆనంద్ ప్రత్యేకంగా హైలైట్ చేశారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, కుర్రకాల్వ వేణు, టౌన్ బ్యాంక్ వైస్ ఛైర్మన్ గోవర్ధన్, మేకల గురవయ్య, ఐనూరు భాస్కర్, సాయి, చైతన్య, ముని శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతి.. సభా స్ఫూర్తి

**గాయత్రి వార్తలు:**



సువిశాల ప్రజాస్వామ్యదేశం.. వజ్రోత్సవాల వేళ..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారత రాజ్యాంగం దినోత్సవం వినూత్నంగా చేసింది..భావిభారత పౌరులతో మాక్ అసెంబ్లీని రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి నిర్వహించింది. ఒక్కో నియోజకవర్గం నుంచి ఒకరిని ఎమ్మెల్యేగా ఎంపిక చేయగా పిల్లలంతా అచ్చం అసెంబ్లీని తలపించారు. మాక్అసెంబ్లీలో సభాపతిగా కాకినాడ జిల్లా శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన సైపిరెడ్డి స్వాతికి అవకాశం దక్కింది. ఆమె 175 మంది సభ్యులతో సభను నడిపించి ముఖ్యమంత్రి, స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు, నెటిజన్లతో సహా అందరినీ మెప్పించింది. స్వగ్రామం వచ్చిన స్వాతి అనుభవాలు, ఆకాంక్షలు ఇలా పంచుకొంది..

**కుటుంబ నేపథ్యం..**

తల్లిదండ్రులు వెంకటలక్ష్మి, గృహిణి, చక్రరావు లారీడ్రైవర్. సగటు శ్రామిక కుటుంబం. శంఖవరం పాఠశాలలో స్వాతి పదో తరగతి చదువుతోంది.

**తర్ఫీదు: 15 రోజులు**

**సభాపతిగా ఎంపిక ఇలా..**

మాక్ అసెంబ్లీకి ఎంపికే గట్టి పోటీ పరీక్షలో గెలిచినట్టుంది. మొదట మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో వివిధ రకాల పోటీలు నిర్వహించి ఎంపిక చేశారు. తరవాత 175 నియోజకవర్గాల నుంచి జిల్లాకు ఒకరు చొప్పున 26 మందిని ఎంపిక చేశారు. ఆపైన 26 మందిలో నన్ను సభాపతి అనడంతో అవాక్కయ్యానంతే. గురువులు చెప్పింది గ్రహించడం, చక్కగా వ్యక్తీకరించడం, శరీరభాష అన్నీ అనుకూలం అయ్యాయనిపిస్తోంది.

**స్పీకర్ స్థానంలో ఉన్నపుడు ఏమనిపించిందంటే..**

నిజమైన అసెంబ్లీలో ఉన్నాననిపించింది. సభను నడపడం సవాలే. ఒక వేదికపై నుంచి అందరిని సమన్వయపరచడం తెలిసింది. సమయస్ఫూర్తి, సంయమనం పాటించాను. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రసంగాలు విన్నాక ఏ ఉద్యోగం చేసినా రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేయాలనే కాంక్షను కలిగించాయి.

**చదువు.. కొలువు.. రాజకీయాలు..**

ఐఏఎస్ కావాలనేది నా ఆశయం.. రాజకీయాల్లో ప్రజలతో మమేకమవుతూ మరింత ప్రభావవంతంగా సేవ చేయొచ్చనేది సీఎం, విద్యామంత్రి ప్రసంగాలు విన్నాక నాకర్థమైంది. దీంతో ముందుగా ఉన్నత చదువుపై దృష్టి, అనుకున్న కొలువు ఆ తరవాత రాజకీయాలు. ఇదే నా లక్ష్యంగా ఖరారు చేసుకున్నా.

**అవకాశం అందిపుచ్చుకొని..**

శ్రద్ధగా చదువుకోవడమే! ఈ ప్రశంసలు తలకెక్కించుకోకుండా మరో ప్రయత్నానికి స్ఫూర్తిగా తీసుకుంటాను. మా పాఠశాల నుంచి, జిల్లా నుంచి నాకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. సహచరుల్లోనూ స్ఫూర్తి నింపుతాను. ఏ అవకాశాన్నయినా సొంతం చేసుకోవాలి. అందుకు అవసరమైన కృషి చిత్తశుద్ధితో చేయాలి. ఆటలో విజయం సాధించడం కన్నా మనస్ఫూర్తిగా పాల్గొనడం ముఖ్యం.

# రైతు నమ్మకమే మా బలం రావెళ్ళ మునిరాజా నాయుడు

**తొట్టంబేడు, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**

రైతు సంతోషమే కూటమి ప్రభుత్వ సంతోషం అని కూటమి ప్రభుత్వం రైతుల పక్కన నిలుస్తూ వరుసగా రెండు విడతల్లో పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.6,310 కోట్ల ఆర్థిక సహాయం అందించడం రైతులకు భారీ ఊరటనిచ్చిందని టిడిపి నేతలు రావెళ్ళ మునిరాజా నాయుడు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్ సంయుక్తంగా హర్షం వ్యక్తం చేశారు.రైతుల వ్యవసాయ అవసరాలను తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం తంగేళ్ళ పాలెం పిఏసియస్ కార్యాలయంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించామని, ఇప్పటి వరకు 144 టన్నుల యూరియా రైతులకు అందజేశామని వెల్లడించారు.వ్యవసాయ నవశకంగా సీఎం చంద్రబాబు ప్రకటించిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు వంటి 'పంచ సూత్రాలు' రైతు భరోసా పెంపుదలకు దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ, సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్, రికార్డు స్థాయి ధాన్యం కొనుగోళ్లు, వెంటనే చెల్లింపులు, మామిడి మిర్చి టమాటా ఉల్లి వంటి పంటలకు భారీ సబ్సిడీలు రైతులకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు.రైతు పండించిన పంటలకు విలువజోడింపు, నిల్వ, మార్కెటింగ్ సౌకర్యాల కోసం కూటమి ప్రభుత్వం స్థాపిస్తున్న ?21,000 కోట్ల పెట్టుబడులతో 402 యూనిట్లు ప్రాంతీయ ఉపాధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను



తొలగించేందుకు కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టడంతో, రైతు తనకు అనుకూలమైన తేదీ సమయాన్ని ఎంచుకుని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇందుకోసం వాట్సాప్ నెంబర్ 7337359375 ను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని వెల్లడించారు.కార్యక్రమంలో టీడీపీ నాయకుడు చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం(మణి), చంద్రబాబు, రామచంద్ర, పిఏసియస్ అధికారి చిరంజీవులు రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతి అభివృద్ధి కోసం రెండో విడత ల్యాండ్ పూలింగ్ పై మంత్రివర్గ నిర్ణయం హర్షణీయం

**అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు**



డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఈ రోజున ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ సమావేశంలో అమరావతి పరిధిలో రెండో దశ భూసమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం ఏడు గ్రామాల పరిధిలో మరో 16,666 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేయటం పట్ల హర్షం వ్యక్తం చేసిన అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు పెదమద్దూరు, ఎండ్రాయి,వైకుంఠపురం, కర్లపూడి, వడ్లమాను,హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల పరిధిలో సీఆర్డీఏ భూసమీకరణ చేయటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గ సభ్యులు నిర్ణయించారు ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ రాజధాని అమరావతి ని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే దానికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కష్టపడుతున్నారని అనేక ప్రపంచ స్థాయి సంస్థలను కంపెనీలను అమరావతికి తీసుకువస్తున్నారని పనులు ప్రారంభింప చేస్తున్నారు శరవేగంగా పనులు చేస్తున్నారు కావున రైతు సోదరులంతా సహృదయంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# ప్రజా సమస్యలపై బొజ్జల దృష్టి అధికారులకు కఠిన ఆదేశాలు

**శ్రీకాళహస్తి, నవంబర్ 28(గాయత్రి వార్తలు ) రిపోర్టర్ : రంజిత్**

శ్రీకాళహస్తి పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికను శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి నిర్వహించారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరైన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా ప్రజల సమస్యలను విన్నారు. ప్రతి సమస్యను నమోదు చేసి, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన బొజ్జల సుధీర్ రెడ్డి , ప్రజల గోడులను మరింత వేగంగా పరిష్కరించడానికి కొత్త విధానంగా ప్రత్యేక గ్రీవెన్స్ ఫామ్‌ను రూపొందించామని వెల్లడించారు. ఈ ఫామ్‌ను సంబంధిత అధికారులకు పంపి 15 రోజుల్లో సమస్య పరిష్కారం అయ్యేలా వ్యవస్థను ఏర్పాటుచేశామని చెప్పారు.నియోజకవర్గ ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా టిటిడీ కళ్యాణమండపం ప్రారంభమైన విషయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలందరూ సోషల్ మీడియాలో తిరుగుతున్న ఫేక్ మెసేజ్లు, నకిలీ యాప్‌లను గుర్తించి డౌన్లోడ్




చేయకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి బాసటగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి గొట్టిపాటి





**మేదరమెట్ల: గాయత్రి వార్తలు**

గ్రామ అభివృద్ధికి అండగా, ప్రజల ఆరోగ్యానికి బాసటగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బాపట్ల జిల్లా కొరిసపాడు మండలం పి గుడిపాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామంలో రూ. 2 కోట్లతో తారు రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలో అన్నదాత సుఖీభవ ద్వారా డబ్బులు జమకాని రైతులను గుర్తించి, సరిచేసి ఆ రైతులకు కూడా నగదు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అభయహస్తం చెల్లించిన మహిళలకు జగన్ మొండి చేయి చూపించారని పేర్కొన్నారు. రూ. 2వేల కోట్లకుపైగా అభయస్తం నిధులను పక్కదారి పట్టించి మహిళలను మోసం చేశారని విమర్శించారు. అనంతరం నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వయంగా స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# సమీక్షా సమావేశానికి వచ్చిన గణేష్ యాదవ్‌కు కాంగ్రెస్ నాయకుల ఘనాభినందనలు

**శ్రీకాళహస్తి, (గాయత్రి వార్తలు) రిపోర్టర్ : రంజిత్**



అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల కాంగ్రెస్ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐసీసీ కార్యదర్శి గణేష్ యాదవ్‌కు డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆయనను ఆత్మీయంగా అభినందించారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, జిల్లాల వారీగా జరుగుతున్న కార్యకలాపాలు, శక్తివంతమైన పార్టీ నిర్మాణంపై విస్తృతంగా చర్చ జరిగినట్లు నేతలు తెలిపారు.కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, చంద్రగిరి సమన్వయకర్త ఐరాల లోకేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, ఆషిఫ్ నాగేష్, సాయి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న ఎంపీ ,మాజీ ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, నవంబర్ 28,(గాయత్రి వార్తలు)రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాతృమూర్తి చెవిరెడ్డి జయమ్మ భౌతికకాయానికి తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు, చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, అనంతరం ఆమె అంత్యక్రియలు పాల్గొన్నారు, శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,బర్రి సుదర్శన్ రెడ్డి, చంద్ర రెడ్డి, రవీందర్ రెడ్డి,పి చంద్ర రెడ్డి, శేఖర్ రెడ్డి, గంగి రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శివ రెడ్డి, సుబ్బా రెడ్డి,నాగరాజు రెడ్డి, చెంచయ్యా నాయుడు,సుమన్ రెడ్డి,శ్రీవారి సురేష్,మున్నా రాయల్,బుల్లెట్ జయశ్యామ్ రాయల్, యశ్వంత్ రెడ్డి,మరియు అనేక మంది నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..